

## ఆశా వర్కర్లపై ఏపీ ప్రభుత్వం వరాలజల్లు

అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
J V NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక -7 ఆదివారం 2 మార్చి 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -5 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# కొచ్చి తరహాలో మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణం

**వరంగల్ నగరానికిప్రతి ష్ఠాత్మకంగా ఉండాలి**

**సాధ్యమైనంత త్వరలోభూసేకరణ ప్రక్రియ పూర్తి,డిజైనింగ్‌కు చర్యలు**

**సమీక్షా సమావేశంలోముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**సిఎంకు పలువురుమంత్రులు, ఉమ్మడి వరంగల్‌నేతల కృతజ్ఞతలు**



హైదరాబాద్: **మార్చి1(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ మామునూరు విమానాశ్రయాన్ని కేరళ కొచ్చి విమానాశ్రయం తరహాలోనే నిర్మించాలని, ప్రతినిత్యం రాకపోకలతో విమానాశ్రయంలో కార్యకలాపాలు జరిగేలా ఈ డిజైన్‌ను రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. వరంగల్ నగరానికి విమానాశ్రయం ఎక అసెట్‌గా ఉండాలని ప్రతిష్టాత్మకంగా నిర్మాణం ఉండాలని ఆయన చెప్పారు. వరంగల్ మామునూరు విమానాశ్రయానికి సంబంధించిన పనులన్నీ వేగంగా జరగాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. విమానాశ్రయ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శనివారం సాయంత్రం జూబ్లీహిల్స్ నివాసంలో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. విమానాశ్రయానికి సంబంధించి భూసేకరణ, పెండింగ్ అంశాల వివరాలను ముఖ్యమంత్రి అధికారులను అడిగి తెలుసు కున్నారు. సాధ్యమైన తొందరగా భూ సేకరణ ప్రక్రియను పూర్తి చేసి డిజైనింగ్‌కు పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని సిఎం రేవంత్ ఆదేశించారు.

**రాత్రి 11 తర్వాత సినిమాలు.. 16 ఏళ్లలోపు పిల్లలపై నిషేధం ఎత్తివేత**

**మల్టీప్లెక్స్‌లు, థియేటర్లకు హైకోర్టులో ఊరట** 2లో.



2లో.

## నీళ్లు పాతాళానికి.. నిధులు ఢిల్లీకి

# నియామకాలు గాలికి

- కాంగ్రెస్ ప్రభుత్వంపై కెటిఆర్‌విసుర్లు
- అధికారంలోకి వచ్చాకఆరువేల ఉద్యోగాలు కూడాఇవ్వలేదు
- కెసిఆర్ హయాంలోనేఆ మూడు నినాదాలకు న్యాయంచేశాం
- మైక్‌లో చెప్పడానికిరేవంత్ చేసిన మంచి పనిఏముంది?
- చెడు చెప్పుకుంటూపోతే చెవుల్లోంచి రక్తాలుకారతాయని వ్యాఖ్యలు'

# సిఎం రేవంత్‌వి డైవర్షన్ పాలిటిక్స్

**తాటాకు చప్పుళ్లకు భయపడను**

**హామీలఅమలుపై ముఖ్యమంత్రి దృష్టి పెట్టాలి**

**ట్రిపుల్‌ఆర్ మంజూరు చేయించిందే నేను : కిషన్‌రెడ్డి**



2లో.

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై సస్పెన్షన్ వేటు

**ఆయన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ వెల్లడి**

**పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారన్న కారణంతో ఫిబ్రవరి 5న షోకాజ్ నోటీసు**

**ఫిబ్రవరి 12లోపు వివరణ ఇవ్వాలన్న టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ**



2లో.

# తగ్గిన జెలెన్‌స్కీ

**అమెరికాతో ఖనిజ ఒప్పందానికిఓకే**

**ట్రంప్‌తో వాగ్వాదం తరువాతమనసు మార్చుకున్న ఉక్రెయిన్‌అధ్యక్షుడు**

**రష్యాతో కాల్పుల విరమణతమకు ప్రమాదకరమన్న జెలెన్‌స్కీ**

**ఐరోపా దేశాల సంఘీభావం ఉక్రెయిన్‌కు చెంపపెట్టు : రష్యా**



2లో



## ఇసుక అక్రమ తవ్వకాలపై ఉక్కుపాదం

**హైదరాబాద్‌కు మూడువైపులా ఇసుక స్టాక్ పాయింట్లను ఏర్పాటు చేయాలి: రేవంత్ రెడ్డి**

**ప్రభుత్వమే సరైన ధరలకు ఇసుకను సరఫరా చేయాలన్న ముఖ్యమంత్రి**

**క్వారీలకు జరిమానాలపై విధానపరమైన నిర్ణయం తీసుకోవాలని సూచన**



## సొరంగంలో చిక్కుకున్న వారి


# ఆచూకీ లభ్యం...?

**2 చోట్ల ఉన్నట్లు గ్రౌండ్ పెనెట్రేటింగ్ రాడార్‌తో గుర్తింపు**

**నేడు నలుగురిని తీసుకొస్తాం.. తర్వాత మిగతా వారిని..**

**ప్రాణాలతో బయటపడే అవకాశాలు తక్కువే: జూపల్లి**

**ఢిల్లీ నుంచి మరో 14 మంది ర్యాట్ హెూల్ మైనర్స్: ఉత్తమ్**





మహబూబ్‌నగర్/**మార్చి1(జర్నలిస్ట్ వార్త):** ఎస్ఎల్‌బీసీ సహాయక చర్యల్లో కీలక ముందడుగు పడింది. గ్రౌండ్ పెనెట్రేటింగ్ రాడార్ సహాయంతో.. సొరంగంలో చిక్కుకుపోయిన ఎనిమిది మంది ఆచూకీని గుర్తించారు. రెండు వేర్వేరు చోట్ల నలుగురు చొప్పున ఉన్నట్లు సహాయక బృందాలు గుర్తించాయి. అయితే వీరంతా ప్రాణాలతో బయటపడే అవకాశాలు లేవని తెలుస్తోంది. 8 మందిని గుర్తించినా పెద్దమొత్తంలో బురద పేరుకుపోవడంతో వారిని బయటకు తేవడం సమస్యగా మారింది. ఎనిమిది మంది ప్రాణాలతో ఉండటంపై ఆశలు తక్కువగా ఉన్నాయని, తాము వారంతా బతికి ఉన్నారనే భావిస్తూ, బయటకు తెచ్చే ప్రయత్నం చేస్తున్నామని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. చిక్కుకుపోయిన వారిలో నలుగురు టన్నెల్ బోరింగ్ మిషన్ (టీఎంసీ) బయట భాగంలో.. మరో నలుగురు టీఎంసీ కింది భాగంలో ఉన్నట్లు గుర్తించారు. శనివారం దోమలపెంటలోని ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారితో కలిసి సమీక్షలో పాల్గొన్న అనంతరం జూపల్లి మీడియాతో మాట్లాడారు. సహాయక చర్యల్లో చాలా పురోగతి సాధించామని.. ఆదివారం రాత్రి వరకు నలుగురిని, తర్వాత రోజుల్లో టెన్నెల్ కింద చిక్కుకుపోయిన నలుగురిని బయటకు తీసుకొస్తామని పేర్కొన్నారు. **మిగతాది 2లో...**

## వీహెచ్ నివాసంలో మున్నూరుకాపు నేతల సమావేశం...

**హాజరైన బీజేపీ, బీఆర్ఎస్ కీలక నేతలు**

**కులగణన సరిగ్గా చేయలేదన్న పలువురు నేతలు**

**త్వరలో మున్నూరు కాపుల సభ**



**హైదరాబాద్:మార్చి1(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ మంత్రివర్గంలో మున్నూరుకాపులకు ప్రాధాన్యత లేకుండా పోయిందని, పార్టీల్లోనూ ప్రాధాన్యత కూడా దక్కడం లేదని ఆ సామాజిక వర్గం నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వి. హనుమంతరావు నివాసంలో మున్నూరు కాపు సామాజిక వర్గం నేతలు సమావేశమయ్యారు. ఈ భేటీకి కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నుంచి కీలక నేతలు హాజరయ్యారు. మున్నూరు కాపు నేతలకు ప్రాధాన్యత దక్కడం లేదని పలువురు నేతలు అసంతృప్తి వ్యక్తం చేశారు. కులగణనపై కృతజ్ఞత సభ పెడదామని కాంగ్రెస్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రతిపాదించారు. కులగణన సరిగ్గా చేయలేదని పలువురు మున్నూరు కాపు సామాజిక వర్గం నేతలు వ్యాఖ్యానించారు. మన సామాజిక వర్గం సంఖ్యను తగ్గించారని పేర్కొన్నారు. మంత్రివర్గంలో మున్నూరు కాపులకు ప్రాధాన్యత లేకపోవడం ఇదే తొలిసారి అన్నారు. నామినేటెడ్ పోస్టుల్లోనూ అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో మున్నూరు కాపుల సభను నిర్వహించాలని నేతలు నిర్ణయించారు.

అనుక్షణం ప్రజల పక్షం RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక



# తగ్గిన జెలెన్‌స్కీ

**అమెరికాతో ఖనిజ ఒప్పందానికిఓకే**

**ట్రంప్‌తో వాగ్వాదం తరువాతమనసు మార్చుకున్న ఉక్రెయిన్అధ్యక్షుడు**

**రష్యాతో కాల్పుల విరమణతమకు ప్రమాదకరమన్న జెలెన్‌స్కీ**

**ఐరోపా దేశాల సంఫీుభావం ఉక్రెయిన్‌కు చెంపపెట్టు : రష్యా**

కీవ్ : అమెరికా లోని శ్వేతభవనంలో శు క్రవారం అధ్యక్షుడు ట్రంప్‌తో భేటీ అ యినప్పుడు తన పోరాట స్వరంతో ప్ర కంపనలు సృష్టించిన ఉక్రెయిన్ అధ్యక్షు డు జెలెన్‌స్కీ ఎట్టకేలకు శనివారం ఖనిజ ఒప్పందానికి సిద్ధమయ్యారు. శుక్రవా రం భేటీలో ఖనిజ ఒప్పందంపై అమెరి కా, ఉక్రెయిన్ దేశాల మధ్య సంతకాలు జరుగుతాయని అనుకున్నా , భేటీ వాడి గా, వేడిగా సాగడంతో అర్ధంతరంగా జె లెన్‌స్కీ నిష్క్రమించారు. అయితే ఖనిజ పంపద ఒప్పందానికి సిద్ధమేనని తాజా గా జెలెన్‌స్కీ ప్రకటించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ ఒప్పందం ఉక్రెయిన్ భద్రతకు హామీ ఇచ్చేందుకు తొలి అడుగు అవుతుందని ప్రకటించారు. ఈ ఒప్పందం ఉక్రెయిన్, అమెరికా దేశాల మధ్యఆర్థిక, రక్షణ సంబంధాలను మ రింత బలోపేతం చేస్తుందన్నారు.'అయి తే ఇది ఒక్కటే సరిపోదు. భద్రతా హా మీ లు లేకుండా రష్యాతో కాల్పుల విరమణ ఒప్పందం ఉక్రెయిన్‌కు చాలా ప్ర మాదకరం. గత మూడేళ్లుగా మేము పోరాడుతున్నాం.అమెరికా తమ వైపే ఉందని ఉక్రెయిన్ ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరం ఉంది" తన ఎక్స్ ద్వారా తెలియజేశారు. 'ఉక్రెయిన్ ఆవేదనను అందరూ వినాలి. ఎవరూ విస్మరించరాదు. యుద్ధం లోనే కాదు, ఆ తరువాత కూడా 'అని వివరించారు. రష్యాతో తాము సాగిస్తున్న యుద్ధానికి అమెరికా అందిస్తున్న సాయానికి ప్రగాఢ కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే అమెరికా కాంగ్రెస్, అమెరికా ప్రజలు ద్వైపాక్షిక మద్దతు అందించారని ప్రశంసించారు. అమెరికా అందిస్తున్న సాయానికి , ప్రత్యేకించి గత మూడేళ్లుగా పూర్తికాల దాడులతో రష్యా సాగిస్తున్న యుద్ధంలో అన్ని విధాలా అందుతున్న సాయానికి ఉక్రెయిన్ ప్రజలు నిత్యం అమెరికాను అభినందిస్తుంటారని జెలెన్‌స్కీ పేర్కొన్నారు. ఉక్రెయిన్ రక్షణ ప్రయత్నాలకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆమోదమే యుద్ధ గమనానికి నిర్ణయాత్మకమవుతుందని వివరించారు. 'ట్రంప్ సాయం తమకు ఎంతో కీలకం. ఆయన యుద్ధం పరిసమాప్తం కావాలని ఆకాంక్షిస్తున్నారు. కానీ తమకు మించి మరెవరూ శాంతిని కోరుకోవడం ఇది స్వేచ్ఛాస్వాంతత్ర్యాల కోసం సాగుతున్న సమరం. మా మనుగడ కోసం సాగిస్తున్నాం' అని ఎక్స్ పోస్ట్‌లో నిన్నటి శ్వేతభవనం సమావేశం ఫోటో జత చేసి పెట్టారు.

శ్వేతభవనం లోని అధ్యక్షుడు ట్రంప్‌కు, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి భేటీ సందర్భంగా వాడి, వేడి వాగ్వివాదాలు సాగడం, జెలెన్‌స్కీని అవమానించేలా తక్కువ చేయడం తదితర అనూహ్య పరిణామాలు ఉక్రెయిన్ మద్దతు ఐరోపా భాగస్వామ్య దేశాల్లో తీవ్ర ఆగ్రహావేశాలు కలిగించాయి. ఐరోపా దేశాలతో పాటు ప్రపంచం లోని మిగతా దేశాలు కూడా జెలెన్‌స్కీకి ధైర్యం కల్పిస్తూ తామంతా అండగా ఉన్నామని సంఫీుభావం ప్రకటించాయి. జెలెన్‌స్కీ ఎక్స్ ఖాతా అంతా మద్దతు సందేశాలతో నిండిపోయింది.

# నీళ్లు పాతాళానికి.. నిధులు ఢిల్లీకి నియామకాలు గాలికి

**హైదరాబాద్: మార్చి1(జర్నలిస్ట్ వార్త):**
అసెంబ్లీ ఎ న్నికల సమయంలో రాహుల్ గాంధీ హైదరాబాద్ అశోక్ నగర్ వెళ్లి ఏడాదికి 2 లక్షల ఉ ద్యోగాలు ఇస్తామని చెప్పారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పదిహేను నెలలు దాటినా ఆరువేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించా రు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కే టీఆర్ సమక్షంలో రంగారెడ్డి జిల్లాకు చెందిన పలువురు నాయకులు పార్టీలో చేరారు. కేటీఆర్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో నీళ్లు పాతాళానికి, నిధులు ఢిల్లీకి, నియామకాలు గాలికి పోయాయాని ఎ ద్దేవా చేశారు. తెలంగాణ ఉద్యమం సమయం లో నీళ్లు, నిధులు, నియామకాల గురించి మా ట్లాడుకున్నామని, వాటి సాధన కోసం కేసీఆర్ ఎంతో కృషి చేశారని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఇంటింటికి నీళ్లు తెచ్చుకున్నామ ని, సాగునీటిని ఇచ్చి వ్యవసాయ విస్తరణ పెం చడం ద్వారా పంట దిగుబడి పెంచామని, లక్షలాది ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. నీళ్లు, నిధులు, నియామకాలకు కేసీఆర్ సంపూర్ణ న్యాయం చేశారని కేటీఆర్ అన్నారు. కేసీఆర్ మీద కోపంతో సాగునీరు ఇవ్వకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని వాపోయారు. ఏడాదికి లక్ష ఉద్యోగాలు ఇస్తామని మోసం చేశారని ధ్వజమెత్తారు.

ఉప ఎన్నికలు రాబోతున్నయ్ : అతి త్వరలో రాష్ట్రంలో ఉప ఎన్నికలు రాబోతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జోస్యం చెప్పారు. దీనికి బీఆర్ఎస్ శ్రేణులంతా సిద్ధంగా ఉండాలని సూచించారు. మంచి మైక్ లో చెప్పాలి..చెడు చెవిలో చెప్పాలి అని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారని, మంచి చెప్పడానికి రేవంత్ రెడ్డి చేసిన ఒక్క మంచి పని లేదన్నారు. రేవంత్ రెడ్డి చేసిన చెడు చెబితే చెవిలో రక్తాలు కారుతాయని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అధికారంలోకి వచ్చి 15 నెలలు దాటినా చెప్పుకోవడానికి ఒక్క మంచి పని కూడా లేదంటే ప్రజలే అర్థం చేసుకోవాలన్నారు. అన్ని వర్గాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం వేధిస్తోందని, మహిళలు, విద్యార్థులు, రైతులు, నిరుద్యోగులు ఇలా చెప్పుకుంటూ పోతే అందరినీ ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు.

కాంగ్రెస్ పాలనలో విధ్వంసం : బ్యాగులు మోసి ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి ని పక్కన పెట్టుకొని బ్యాగులు మోయొద్దని కాంగ్రెస్ కొత్త ఇన్చార్జి మీనాక్షి మాట్లాడడం విడ్డూరంగా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అప్పట్లో చంద్రబాబుకు బ్యాగులు మోస్తే, ఇప్పుడు కాంగ్రెస్ అధిష్టానానికి రేవంత్ రెడ్డి బ్యాగులు మోస్తున్నాడని ఆరోపించారు. హైడ్రా విధ్వంసం, ఆర్ఆర్ టాక్స్ భూకబ్జాలు, అంతులేని అవినీతితో కుప్పకూలిన ఎస్ఎల్‌బీసీ టన్నెల్, మొన్ననే కొట్టుకుపోయిన పెద్దవాగు, మునిగిన వట్టెం పంప్ హౌస్ ఇలా చెప్పడం మొదలుపెడితే రేవంత్ చెవుల నుంచి రక్తం కారుతుందన్నారు. కేసీఆర్ హయాంలో ప్రశాంతంగా ఉన్న తెలంగాణ, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో విధ్వంసం, అరాచకాలతో కుప్పకూలిందన్నారు. హైడ్రా, మూసీ కూల్చివేతలతో రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని దెబ్బతీశారని, మేడ్చల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారి వేణుగోపాల్ రెడ్డి ఆత్మహత్య చేసుకోవడం దురదృష్టకరమని కేటీఆర్ అన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై మాట్లాడుతూ కేసీఆర్ హయాంలో 90శాతం పనులు పూర్తయ్యాయని, కేవలం 10శాతం పనులు చేస్తే చేవెళ్లకు నీళ్లు వస్తాయని, కానీ రేవంత్ రెడ్డి అలా చేయడం లేదన్నారు.

ఆ పని జరగాలంటే తిరిగి కేసీఆర్ సిఎం కావాలి : కేసీఆర్‌కు పేరు వస్తుందన్న అసూయతో ఈ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారని, మూసీ సుందరీకరణ కోసం రూ.1,50,000 కోట్లు ఖర్చు చేసి కమీషన్లు దండుకుని, కాంగ్రెస్ అధిష్ఠానానికి పంపి తన పదవి కాపాడుకోవాలని చూస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ నాయకత్వంలో 'నీళ్లు, నిధులు, నియామకాలు' అన్న తెలంగాణ ఉద్యమ నినాదం సాకారమైందని, ఇంటింటికి మంచినీళ్లు, పొలాలకు సాగునీరు తెచ్చామన్నారు. కాళేశ్వరం తో పాటు మిగతా సాగునీటి పథకాలతో వరి ఉత్పత్తిలో దేశంలో నంబర్ వన్‌గా తెలంగాణ నిలిచిందని, పదేళ్లలో తలసరి ఆదాయంలో భారతదేశంలోనే అగ్రస్థానంలో నిలిపామన్నారు. రైతుబంధు, రుణమాఫీ ద్వారా లక్ష కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని, రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, 24 లక్షల ప్రైవేట్ ఉద్యోగాలు సృష్టించామని కేటీఆర్ గుర్తు చేశారు. కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి అయితేనే తెలంగాణ మరోసారి దేశంలో నెంబర్ రాష్ట్రంగా నిలుస్తుందని, గెలుస్తుందని కేటీఆర్ అన్నారు.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై సస్పెన్షన్ వేటు

**ఆయన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ వెల్లడి**

**పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారన్న కారణంతో ఫిబ్రవరి 5న షోకాజ్ నోటీసు**

**ఫిబ్రవరి 12లోపు వివరణ ఇవ్వాలన్న టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ**

**తీన్మార్ మల్లన్న నుంచి ఎలాంటి వివరణ రాకపోవడంతో చర్యలు**

**హైదరాబాద్:మార్చి1(జర్నలిస్ట్ వార్త):**

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్ కుమార్)కు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం షాకిచ్చింది. ఆయన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. ఈ మేరకు టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ వెల్లడించింది. పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారన్న కారణంతో ఆయనకు ఫిబ్రవరి 5న టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ షోకాజ్ నోటీసు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 12లోపు వివరణ ఇవ్వాలని పేర్కొంది. అయితే, తీన్మార్ మల్లన్న నుంచి ఎలాంటి వివరణ రాలేదు. ఈ నేపథ్యంలో పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ జి. చిన్నారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

# కొచ్చి తరహాలో మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణం

(మొదటి పేజి తరువాయి)
విమానాశ్రయానికి సంబంధించి భూసేకరణ, పెండింగ్ అంశాల వివరాలను ముఖ్యమంత్రి అధికారులను అడిగి తెలుసు కున్నారు. సాధ్యమైన తొందరగా భూ సేకరణ ప్రక్రియను పూర్తి చేసి డిజైనింగ్‌కు పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని సిఎం రేవంత్ ఆదేశించారు. విమానాశ్రయ నిర్మాణానికి సంబంధించి ఎప్పటికప్పుడు సమీక్షలు చేస్తూ ప్రతి నెలా ప్రగతి నివేదిక అందించాలని అధికారులను సిఎం రేవంత్ ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కొండా సురేఖ, ధనసరి అనసూయ సీతక్క, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపిలు కావ్య, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, నాగరాజు, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రాత్రి 11 తర్వాత సినిమాలు.. 16 ఏళ్లలోపు పిల్లలపై నిషేధం ఎత్తివేత

**మల్టీప్లెక్స్‌లు, థియేటర్లకు హైకోర్టులో ఊరట**

**హైదరాబాద్:మార్చి1(జర్నలిస్ట్ వార్త):** రాత్రి 11 తర్వాత సినిమాలు వీక్షించేందుకు 16 ఏళ్లలోపు పిల్లలపై నిషేధం విధించిన హైకోర్టు.. శనివారం దాన్ని ఎత్తివేసింది. పుష్ప-2 బెనిఫిట్‌షో సందర్భంగా చిక్కడపల్లిలో జరిగిన తొక్కిసలాట నేపథ్యంలో అప్పట్లో ఈ నిషేధాన్ని విధించగా.. ఈ నిర్ణయం వల్ల తమ వ్యాపారంపై ప్రతికూల ప్రభావం పడుతోందని పేర్కొంటూ.. మల్టీప్లెక్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, పీవీఆర్-ఐనాక్స్ సంస్థ హైకోర్టులో ఇంప్లీడ్ పిటిషన్ వేశాయి. శనివారం దీనిపై విచారణ జరగ్గా.. పిటిషనర్ల తరఫు న్యాయవాది వాదనలను వినిపించారు. "అసలు వివాదం మొదలైంది బెనిఫిట్‌షోలు, టికెట్ల ధరల పెంపుపై. దానికి పిల్లల ప్రవేశంతో సంబంధం లేదు.ప్రభుత్వం బెనిఫిట్, స్పెషల్ షోలకు అనుమతించడం లేదు. టికెట్ల ధరల పెంపునకూ ఆమోదం తెలపడం లేదు" అని వివరించారు. ప్రభుత్వం తరఫు న్యాయవాది వాదిస్తూ.. పిల్లల ప్రవేశంపై అన్ని వర్గాల నుంచి సూచనలు అందాయని, అవి ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. వాదనలను విన్న ధర్మాసనం.. దీనిపై ప్రభుత్వం వేగంగా నిర్ణయం తీసుకోవాలని సూచించింది. 16 ఏళ్లలోపు పిల్లల ప్రవేశంపై విధించిన నిషేధాన్ని ఎత్తివేస్తున్నట్లు ప్రకటించింది.

# హైదరాబాద్‌కు మూడువైపులా ఇసుక స్టాక్ పాయింట్లను ఏర్పాటు చేయాలి: రేవంత్ రెడ్డి

**హైదరాబాద్: మార్చి1(జర్నలిస్ట్ వార్త):**
హైదరాబాద్ నగరానికి మూడువైపులా ఇసుక స్టాక్ పాయింట్లను ఏర్పాటు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గనుల శాఖపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇసుక, ఖనిజాల అక్రమ తవ్వకాలపై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు. ప్రభుత్వం చేపట్టే పనులకు టీజీఎండీసీ నుండి ఇసుకను సరఫరా చేయాలని అన్నారు.నిర్మాణ రంగ సంస్థలకు అవసరమైన ఇసుకను టీజీఎండీసీయే సరఫరా చేయాలన్నారు. ప్రభుత్వమే సరైన ధరలకు ఇసుకను సరఫరా చేస్తే అక్రమాలకు ఆస్కారం ఉండదని పేర్కొన్నారు. క్వారీలకు జరిమానాలపై విధానపరమైన నిర్ణయం తీసుకోవాలని సూచించారు. మైనర్ ఖనిజాల బ్లాకుల వేలానికి వెంటనే టెండర్లను పిలవాలని ఆయన సూచించారు.

# మహిళ దినోత్సవం రోజున కొత్త పాలసీ: సీతక్క

**హైదరాబాద్: మార్చి1(జర్నలిస్ట్ వార్త):**:అంతర్జాతీయ మహిళ దినోత్సవం రోజున సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో సుమారు లక్ష మంది మహిళలతో సభ నిర్వహిస్తామని.. మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. ఆ రోజున పలు కొత్త పథకాలకు శ్రీకారం చుడుతామని ఆమె అన్నారు. ప్రధానంగా ఇందర మహిళ శక్తి పాలసీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేస్తారని ఆమె పేర్కొన్నారు. పట్టణాల్లో మహిళా

సంఘాలను బలోపేతానికి సిఎం కీలక ప్రకటన చేసే అవకాశం ఉందని ఆమె అన్నారు.గడిచిన ఏడాది కాలంలో ప్రమాదవశాత్తు మరణించిన 400 మంది మహిళలకు రూ.40 కోట్ల బీమా చెక్కులను సిఎం అందిస్తారన్నారు. దాంతో పాటుగా 32 జిల్లాల్లో 64 మెగావాట్ల విద్యుత్ కేంద్రాలను సిఎం వర్చువల్‌గా ప్రారంభిస్తారని.. వడ్డీ లేని రుణాల చెక్కులను సిఎం పంపిణీ చేస్తారని తెలిపారు. నారాయణపేట జిల్లాలో మహిళలే నిర్వహించే పెట్రోల్ బంకులు ఉన్నట్లు.. అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేసేందుకు మహిళ దినోత్సవం రోజు చమురు సంస్థలతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంటుందని పేర్కొన్నారు.

# సిఎం రేవంత్‌వి డైవర్షన్ పాలిటిక్స్

**హైదరాబాద్:మార్చి1(జర్నలిస్ట్ వార్త):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తన 14 నెలపాలనలో ఇచ్చిన హామీలైన వందరోజుల్లో ఆరు గ్యారంటీ లు, మరో 320 సబ్ గ్యారంటీల అమలులో పూర్తిగా వైఫల్యం చెం దిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి ఆరోపించారు. ముందు ఇచ్చిన హామీలు అమలు చేసే లా దృష్టి పెట్టాలని సూచించారు. హామీలు అమలు చేయలేక డైవర్షన్ పాలిటిక్స్‌ను అమలు చేయడం మంచిది కాదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి హితవు పలికారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనపై అన్ని వర్గాల ప్రజల్లో చోటు చేసుకున్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకునేందుకు, ప్రజల దృష్టిని మళ్లించేందుకు తనపై ఎదురుదాడి, తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని కిషన్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. రాష్ట్ర బిజెపి కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీని, తనను బ్లాక్ మెయిల్ చేయడం, బెదిరించినంత మాత్రాన, అబద్ధాలు మాట్లాడినంత మాత్రాన రేవంత్‌రెడ్డిపై ఉన్న వ్యతిరేకత పోదన్నారు. నేడు తెలంగాణ ప్రజలు ఆయన మాటలు వినే పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కుమ్ములాటలు, సీఎంపై అసంతృప్తి ఆయన మాట్లాడుతున్న విధానంలో స్పష్టంగా కనిపిస్తుందని విమర్శించారు. గత పదేళ్లుగా పలు కేంద్ర పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. కొన్ని కేంద్ర ప్రభుత్వ



పథకాల్లో రాష్ట్ర ప్రభుత్వ సహకారం అందించకపోవడం వల్ల అమలు చేయలేదని వివరించారు.

కేంద్రమంత్రులను తాను బెదిరిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిగజారి మాట్లాడుతున్నారని విమర్శించారు. మూడున్నరేళ్లుగా అంకితభావంతో తెలంగాణ అభివృద్ధి కోసం పనిచేస్తున్నట్లు తెలిపారు. జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులు, కేంద్ర కార్యాలయాలు, విద్యాలయాలు, మౌలిక సదుపాయాలపై కేంద్రానికి వివరించి అభివృద్ధిని దరిచేర్చేలా నిర్ణయం తీసుకున్నామన్నారు. తాను తెలంగాణ అభివృద్ధిపై అనేక ప్రాజెక్టులపై ప్రజలకు వివరిస్తూనే ఉన్నానని కిషన్‌రెడ్డి చెప్పారు. గత పదేళ్లుగా తెలంగాణలో ఏం చేశామనే విషయం ఇదివరకే ప్రజలంతా చూశారన్నారు. రూ.10 లక్షల కోట్లతో చేసిన అభివృద్ధిని రెండున్నర గంటలపాటు ఆర్టీసీ కళ్యాణ మండపం, పింగళి వెంకట్రామ్‌రెడ్డి భవన్‌లో సమావేశం నిర్వహించి వివరించామన్నారు.

### మీ వైఫల్యాలను నా మీద రుదొద్దు

దేశంలో ఏడు టెక్స్ టైల్స్ పార్కులు వస్తే ఒకటి తెలంగాణకు, ఇండస్ట్రియల్ పార్కులు వస్తే ఒకటి తెలంగాణకు, కోచ్ ఫ్యాక్టరీ, రీజినల్ రింగ్ రోడ్డు వంటి కీలకమైన ప్రాజెక్టులను తీసుకువచ్చానని అన్నారు. నైతిక విలువలతో కూడిన రాజకీయాలకు తాను ప్రాధాన్యతనిస్తానని అన్నారు. అంతేగానీ ప్రాజెక్టులు అడ్డుకోవడం లాంటివి కూడా ఊహించడం తప్పే అవుతుందన్నారు. తాను చిన్నప్పటి నుంచి అయినా ఒక సిద్ధాంతానికి కట్టుబడి పనిచేసేవాడినని, తాటాకు తప్పుళ్లకు భయపడబోనని అన్నారు. తనమీద తప్పు రుద్దితే ఊరుకోబోనన్నారు. దేశం ప్రజలకు హామీ ఇచ్చిన మేరకు వాటికి కట్టుబడి ఉండి వాటిని అమలు చేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభయహస్తం పేరుతో మేనిఫెస్టోను ప్రకటించిందని ఇవన్నీ అమలు చేయాలని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఇవన్నీ అమలు చేయకుండా తనపై ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు.

# సొరంగంలో చిక్కుకున్న వారి ఆచూకీ లభ్యం...?

(మొదటి పేజి తరువాయి)
టీబీఎం కటింగ్ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ పనులు పూర్తయ్యాక, అక్కడ పేరుకుపోయిన మట్టిని తొలగించాకే మిగతా నలుగురిని బయటకు తీసుకొచ్చే అవకాశాలున్నాయి. టీబీఎం వద్ద 24 ఫీట్ల మేర బురదమట్టి ఉందని, అది 450 అడుగుల మేర ముందుకు వచ్చిందని జూపల్లి వెల్లడించారు. మిషిన్ కటింగ్ కూడా వేగంగా జరుగుతోందని తెలిపారు. సహాయక చర్యల్లో 11 ఏజెన్సీలు పనిచేస్తున్నాయని చెప్పారు. ఇలాంటి ప్రమాదాలు గతంలో జరిగితే సందర్శనకు వెళ్లాలనుకున్న విపక్ష నేతలను గత ప్రభుత్వాలు హౌజ్ అరెస్టు చేయించాయని.. తాము ప్రతి ఒక్కరికి సహాయక చర్యలను పరిశీలించడానికి అవకాశమిచ్చామని చెప్పారు. 200 కిలోమీటర్ల టన్నెళ్లు తవ్వామని చెప్పుకుంటున్న వారు ఎస్-ఎల్‌బీసీలో ఆ మిగతా 9కి.మీ ఎందుకు పూర్తి చేయలేదు? బీఆర్ఎస్ నేతలను ఉద్దేశించి ప్రశ్నించారు. గత ప్రభుత్వంలోనే ఈ ప్రాజెక్టును పూర్తిచేసి ఉంటే ఈ ఘటన జరిగి ఉండేది కాదన్నారు. కాగా ఇక్కడ.. జీఎస్ఐ సర్వే తర్వాత మాత్రమే పనులు పునఃప్రారంభించామని స్పష్టం చేశారు. కాగా సహాయక చర్యల్లో ఇప్పటికే 14మంది ర్యాట్ ఫిల్లింగ్ మైనర్స్ పాల్గొంటుండగా.. మరో 16మందిని ఢిల్లీ నుంచి రప్పించాలని అ?ధికారులను మంత్రి ఉత్తమ్ ఆదేశించారు. టీబీఎం మిషిన్ భాగాలను టన్నెల్ నుంచి బయటకు పంపించే ప్రక్రియను ముమ్మరం చేశామని, ఇందుకు మధ్యప్రదేశ్ నుంచి మరో 14 మంది ప్లాస్మాకట్టర్లను రప్పించినట్లు ఉత్తమ్‌కు అధికారులు వివరించారు. టన్నెల్ నుంచి నీళ్ల తొలగింపు ప్రక్రియ కొనసాగుతూనే ఉంది. అందులో పేరుకుపోయిన మట్టిని తీయడానికి చాలా సమయం పడుతోంది. మట్టి తీస్తున్నాకొద్దీ ఊటనీరు వస్తుండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. షిఫ్టుకు 60 కార్మికుల చొప్పున సింగరేణి నుంచి వచ్చిన 200 మంది కార్మికులు మట్టి తవ్వకం, బురద తొలగింపు పనులు చేస్తున్నారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలో దాదాపు ఐదు మీటర్ల మేర బురద పేరుకుపోయింది. కొన్నిచోట్ల అది గట్టిగా మారింది. ఇప్పటిదాకా దాదాపు రెండు మీటర్ల మేర మాత్రమే తవ్వగలిగారు. బురదను బయటకు తీసుకువచ్చేందుకు కంటెయినర్లు చాలా తక్కువగా ఉన్నాయి.

# హైదరాబాదు వెళ్లిన ఎంపీలు, ఎమ్మెల్యేలు

## - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు





హైదరాబాద్/మార్చి1(జర్నలిస్ట్ వార్త): వరంగల్ జిల్లా మామునూరు విమానాశ్రయం గ్రీన్ సిగ్నల్ వచ్చిన సందర్భంగా శనివారం వరంగల్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాదులోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పూల బొకే అందించి, కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యమంత్రి నివాసానికి వెళ్లిన వారిలో ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీలు కావ్య, బలరాం నాయక్, ప్రభుత్వ విప్పులు రామచంద్ర నాయక్, లక్ష్మణ్, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, భూక్యా మురళి నాయక్, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్ జిల్లా ప్రజల చిరకాల కోరికైన మామునూరు విమానాశ్రయానికి అనుమతులు రావడం శుభ పరిమాణం అన్నారు. తద్వారా విమానాశ్రయం కారణంగా అనేక మంది అర్హులకు ఉద్యోగ అవకాశాలు ఏర్పడతాయి. వరంగల్ జిల్లా ప్రజలకు ఉపాధి దొరుకుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే విమానాశ్రయం ఏర్పాటయిందని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చెరగని ముద్ర వేసుకుంటుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చడంలో కాకుండా, శాశ్వత పరిష్కారాలకు ప్రణాళికలు రూపొందించి, భవిష్యత్తు తరాలకు మార్గదర్శనం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య, మహబూబాబాద్ డీసీసీ అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మొగిలిచెర్ల పాఠశాలలో స్ఫూర్తి కార్యక్రమం

## - పాల్గొన్న వరంగల్ డిఎంహెచ్ఓ సాంబశివరావు





వరంగల్/మార్చి1(జర్నలిస్ట్ వార్త): వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు శనివారం మొగిలిచెర్ల జిల్లా పరిషత్ హై స్కూల్ లో స్ఫూర్తి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు భారతదేశానికి భావి పౌరులు అన్నారు. అలాంటి వారికి కొన్ని మెళుకువలు తెలియాల్సిన అవసరముందని తెలిపారు. ప్రధానంగా శారీరక, మానసిక స్థితి, శాస్త్రీయ దృక్పథం అలవర్చుకుంటే మంచి పౌరులుగా తయారవుతారని అభిప్రాయపడ్డారు. విద్యార్థులకు స్వీయ అవగాహన, నైపుణ్యాలు, తోటి వారిపై సానుభూతి, సమస్యల పరిష్కార దిశగా నిర్ణయాలు తీసుకునే విధంగా ప్రవర్తించాలని తెలిపారు. భావ వ్యక్తీకరణ సరళంగా, సృజనాత్మకమైన ఆలోచనలు, తర్కబద్ధమైన ఆలోచనలు కలిగి ఉండాలని సూచించారు. డిప్యూటీ డెమో అనిల్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు సమస్యలను సాధారణంగా పరిష్కరించుకోవాలి, కానీ మానసిక ఒత్తిడికి గురికాకూడదు అన్నారు. వారు ఎలాంటి ఉద్వేగం చెందకుండా, సూసైడ్ అటెంప్ట్ చేయకుండా, ప్రతి సమస్యను తెలుసుకొని పరిష్కారం మార్గాన్ని వెతుక్కోవాలని కోరారు. విద్యార్థినీ విద్యార్థులు వారి పరీక్షలు, వ్యక్తిగత సమస్యల పైన, సంక్షిప్తమైన ఆలోచనతో, సమయస్ఫూర్తితో, విశ్లేషించకుండా సంఘర్షణకు లోనవుతున్నారు. అట్టి విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల, తోటి స్నేహితుల సలహాలు తీసుకొని సమాజంలో గౌరవంగా జీవించడానికి ప్రయత్నం చేయాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ నిరంతరం టెలిమానస్ అనే ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థినీ విద్యార్థులకు మానసికంగా కౌన్సిలింగ్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఎవరైనా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే వారు 14416 నెంబర్ సంప్రదించి, తగిన సలహాలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పోలేపాక అనిత, ఉపాధ్యాయులు విజయ్ కుమార్, మంజుల, రామకృష్ణ, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# అమరవీరుల సాక్షిగా వర్గీకరణ సాధించాం



ధర్మసాగర్/మార్చి1(జర్నలిస్ట్ వార్త )మాదిగ అమరవీరుల సాక్షిగా వర్గీకరణ సాధించడం జరిగిందని ఎమ్మెస్ పి జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ అన్నారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం. శనివారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సోంపల్లి అన్వేష్ మాదిగ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరులకు నివాళ్లు ఆపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెస్ పి జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగలు పాల్గొన్నారు.ముందుగా అమరులకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మార్పీస్ ఉద్యమం కోసం వీరులు చిందించిన నెత్తుటి చుక్కల సాక్షిగా ఎస్సి వర్గీకరణను సాధించామన్నారు. అది సంపూర్ణంగా ఉండేలా జాతి కోసం, సమాజ హితం కోసం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సారధ్యంలో శ్రమిస్తాంమని,భవిష్యత్తు తరాలకు మీ త్యాగాలను చరిత్రగా అందిస్తామని తెలిపారు.యుద్ధం చేస్తూ అమరత్వం పొందిన వాళ్ళు వీరైతే, ఎందరో పోరాట వీరులు ఉద్యమిస్తూ అనారోగ్య కారణాల రీత్యా అసువులు బాసారన్నారు. వారందరికీ నివాళులు అర్పిస్తున్నామని అన్నారు.30 ఏండ్లు, ఒక తరం ఈఉద్యమంలో భాగమై మందకృష్ణన్న పిలుపు మేరకు శ్రమించారు. వారందరికీ ఉద్యమ జేజేలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శంషుద్దీన్ ఎం ఎస్ పి మండల అధ్యక్షుడు ,మాచర్ల బాబు విహెచ్పిఎస్ మండల అధ్యక్షుడు ,చిలుక రాజు మాదిగ మండల ప్రధాన కార్యదర్శి ,కొట్ట కళ్యాణ్ మాదిగ మండల నాయకులు , గొల్లపెల్లి అనిల్ మాదిగా, నక్క రమేష్ మాదిగ, కొట్టే శంకర్ మాదిగ, బొడ్డు ప్రణయ్ మాదిగ, బైరపాక అరవింద్ మాదిగ, బరిగల ప్రదీప్ మాదిగ, కన్నె పోగు నితిన్ మాదిగ, గంగారపు శ్రీధర్ మాదిగ, చిలుక అభిలాష్ మాదిగ, బట్టు పవన్ మాదిగ, చిలుక ఏలియా మాదిగ, గంగారపు ప్రభుదేవ్, దామెర సంజీవ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ భవన్ లో ఘనంగా కార్తీక్ రెడ్డి జన్మదిన వేడుకలు..

## బొకే అందించి,శాలువాతో సత్కరించి కార్తీక్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్...



**,రాజేంద్రనగర్:మార్చి1(జర్నలిస్ట్ వార్త):** ఉప ఎన్నికల్లో కాబోయే ఎమ్మెల్యే కార్తీక్ రెడ్డి అంటూ,త్వరలో మాతో అసెంబ్లీలో అడుగుపెడుతారంటూ కేటీఆర్ వ్యాఖ్య.

రాజేంద్రనగర్ తో పాటు ఉప ఎన్నికలు వచ్చే అన్ని స్థానాల్లో గులాబీ జెండా ఎగురుతుంది.:కేటీఆర్



# ఫారెస్ట్ ఆఫీస్ అనుమతులను రద్దు చెయ్యాలి

## - మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్





తల్లాడ/మార్చి1(జర్నలిస్ట్ వార్త): ఫారెస్ట్ ఆఫీస్ అనుమతులను వెంటనే రద్దు చెయ్యాలని తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ అన్నారు. శనివారం తల్లాడ పట్టణంలోని రింగ్ రోడ్డు సెంటర్లో ఫారెస్ట్ ఆఫీస్ అనుమతులను రద్దు తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మండల అధ్యక్షులు కాపా సుధాకర్, పంచాయితీ ఈవో ని, ఫారెస్ట్ (ఎఫ్ ఆర్ ఓని) కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లాడ పట్టణంలో నూతన ఫారెస్ట్ ఆఫీసు రింగ్ సెంటర్లో పెట్టడం వలన ట్రాఫిక్ ఇబ్బంది ఎక్కువగా కలిగి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. ప్రజలు ఇబ్బంది పడకుండా ఫారెస్ట్ ఆఫీసును వేరేచోటకి మార్చుకొని ఇచ్చిన పర్మిషన్ వెంటనే రద్దు చేయాలని తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ తరఫున అధికారులకు వినతి పత్రం అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కిరణ్ కుమార్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వారాల అజయ్, మేడి సీతారాములు పాల్గొన్నారు.

# నూతన వాదువరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య



కల్లూరు/మార్చి1(జర్నలిస్ట్ వార్త):

కల్లూరు మండలం వెన్నవల్లి గ్రామానికి చెందిన పాశం చిన్నకృష్ణ –శేషమ్మ దంపతుల కుమారుడు హనుమంతరావు వెడ్స్ లక్ష్మి ప్రశాంతి వివాహ శుభ కార్యక్రమానికి శనివారం సత్తుపల్లి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య.హాజరై నూతన వాదువరులను ఆశీర్వదించారు. అదే గ్రామానికి చెందిన మత్తి సత్యం కుమారుడు బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా సభ్యులు మత్తి కృష్ణకాంత్ వివాహ శుభ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమం లో నూతన వాదువరులను జడ్పిటిసి సభ్యులు కట్టా అజయ్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ పెనుబల్లి మండల అధ్యక్షులు కనగాల వెంకట్రావు,ఉప్పు సుబ్బారావు, ఎం .తిరుపతిరావు, మత్తి సత్యం, పోచారం సొసైటీ చైర్మన్ నర్వనేని అంజయ్య తదితరులు ఉన్నారు.

# పేదోడి జీవితంలో వెలుగు నిచ్చేది చదువే

## -ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ దేవి

## -వైభవంగా విద్యానికేతన్ స్కూల్ 31వ వార్షికోత్సవ వేడుకలు



కల్లూరు/మార్చి1(జర్నలిస్ట్ వార్త):పేదోడి జీవితంలో వెలుగు నిచ్చేది కేవలం చదువేనని కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ దేవి అన్నారు. శనివారం మండలం లో విజ్ఞాన్ విద్యానికేతన్ స్కూల్ 31వ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ దేవి, కల్లూరు మండల నాయకులు బాగం ప్రభాకర్ చౌదరిలు హాజరైనారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులు కి వారి స్కూల్ కి మంచి పేరు తీసుకోని రావాలన్నారు. ప్రతి మనిషి జీవితంలో విద్యార్థి దశనుండే కష్టపడి చదవాలన్నారు. నిరుపేదల కుటుంబాల్లో వెలుగు నింపేది కేవలం చదివేనన్నారు.మార్కెట్ చైర్మన్ విద్యార్థుల ను ఉద్దేశించి మాట్లాడుతూ పదివ తరగతి ఫైనల్ పరీక్షలు కి చదువుతున్న విద్యార్థులకు మంచి మార్కులు సాధించి ఉన్నత స్థితి కి వెళ్ళాలి అని కోరుకున్నారు. స్కూల్ స్థాపించి 31 వ సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్కూల్ యాజమాన్యం కి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం విజ్ఞాన విద్యానికేతన్ యాజమాన్యం.భాగం దంపతులను సన్మానించారు.ఈ కార్యక్రమం లో కల్లూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆళ్ళకుంట నరసింహారావు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళి దేవాలయం హుండీ ఆదాయం లెక్కింపు

## - 66 లక్షల 196 రూపాయల ఆదాయం లభ్యం

## - దేవాలయ కార్య నిర్వహణ అధికారి శేషు భారతి



వరంగల్/మార్చి1(జర్నలిస్ట్ వార్త): భద్రకాళీ దేవస్థానంలో హుండీల ఆదాయం లెక్కించారు. శనివారం ఈఓ శేషు భారతి తెలిపిన వివరాల మేరకు హుండీ ఆదాయం లెక్కించగా 66 లక్షల,196 రూపాయల ఆదాయం లభ్యమయిందని తెలిపారు. వచ్చిన ఆదాయము కేఎంసి బ్రాంచ్ యూనియన్ బ్యాంక్ లో జమ చేసినట్లు తెలిపారు. హుండీలో విదేశీ కరెన్సీ186 యూ.ఎస్.ఏ డాలర్లు, 200 సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఓమన్ బైసా,10 బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ పౌండ్, 1/2 సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ బెహరాన్ దినార్, 11 మలేషియా రెంగేట్స్, 15 యూరోలు, 10 యు.ఏ. ఈ దిరమ్స్, 1 సౌదీ అరేబియా రియాల్స్, 1 ఖతర్ సెంట్రల్ బ్యాంక్ దినార్, 2 సింగపూర్ డాలర్లు, 2000 టాంజానియా కరెన్సీ లభించాయని తెలిపారు. హుండీలో వెలువడిన మిశ్రమ బంగారం, వెండి తిరిగి హుండీలో వేసినట్లు వివరించారు. ఈ హుండీ లెక్కింపు పర్యవేక్షకులు ప్రసాద్ పర్యవేక్షణలో నిర్వహించగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సేవా సమితి సభ్యులు 90 మంది, వెంకటేశ్వర సేవా సమితి సభ్యులు 60 మంది హుండీల నుంచి వెలువడిన కానుకలను లెక్కించారు. ఈ కార్యక్రమంలో ప్రధానార్చకులు భద్రకాళి శేషు, దేవాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు సైన్స్ దిక్సూచి

## -మండల విద్యాశాఖ అధికారి నక్క రాజేశ్వరరావు





సత్తుపల్లి/మార్చి1(జర్నలిస్టు వార్త): విద్యార్థుల భవిష్యత్తుకు సైన్స్ దిక్సూచిఅని మండల విద్యాశాఖ అధికారి నక్క రాజేశ్వరరావు అన్నారు. శనివారం సత్తుపల్లి నారాయణ స్కూల్ సత్తుపల్లి బ్రాంచ్ లో జాతీయ విజ్ఞాన సదస్సు, అకాడమీ ఫెయిర్. నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు,విన్నూత ఆలోచనలతో తయారుచేసిన నమూనాలను ఎందరినో ఆకట్టుకున్నాయి. అనంతరం మండల విద్యాశాఖ అధికారి నక్క రాజేశ్వరరావు మాట్లాడుతూ. విద్యార్థుల జీవితంలో సైన్స్ అధిక పాత్ర పోషిస్తుందన్నారు. విద్యార్థుల జీవితంలో దాగివున్నన సృజనాత్మకతను వెలికి తీసేలా ఉపాధ్యాయులు బోధన ఉండాలని సూచించారు. అందుకుగాను విద్యార్థుల తల్లిదండ్రుల సహాయ సహకారం ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ టి శ్రీనివాస్ రెడ్డి, ఏజీఎం. రాంకీ పాటు కోఆర్డినేటర్లు వినోద లక్ష్మి అకాడమీ డెన్. రవీంద్ర, ఏవో. జగదీష్ బృందం పాల్గొన్నారు. వీపీలు రమ్య అనూష విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


# మాజీ జడ్పీటీసీ సత్యం పార్థివ దేహాన్నిమోసిన తుమ్మల



సత్తుపల్లి /మార్చి1(జర్నలిస్ట్ వార్త): సత్తుపల్లి సీనియర్ నాయకులు మాజీ జడ్పీటీసీ సభ్యులు, సత్యసాయి సేవా సమితిట్రస్ట్ గౌరవ అధ్యక్షులు గాదె సత్యం శనివారం మృతి చెందాగా మంత్రి తుమ్మల హాజరై సత్యం పార్థివ దేహనికి నివాళి అర్పించారు. సత్యం గత కొన్నేళ్లుగా అనారోగ్యం తో బాధపడుతు శుక్రవారం హైద్రాబాద్ లో మృతి చెందాగా వారి మృతదేహాన్ని స్వగ్రామం సత్తుపల్లి కి తరలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు సత్యం కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం చెప్పారు. వారి అంతిమ యాత్రలో పాల్గొని పాడే మోశారు. మాజీ జెడ్పిటిసి సత్యం మొదటి నుంచి తన కార్యక్రమంలో సొంత మిత్రుల్లా ఉంటూ ప్రధాన అనుచరుగా పార్టీ కార్యక్రమాలు చేసేవాడని అలాంటి వ్యక్తి మృతిచెందడం చాలా బాధాకరమని మంత్రి తుమ్మల బాగోదేకానికి గురయ్యాడు. తన కుటుంబానికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ నాయకులు జిల్లా నాయకులు తదితరులు ఉన్నారు.

# వధూవరులకు కాంగ్రెస్ నాయకుల ఆశీర్వాదం

**రాయపర్తి/మార్చి1(జర్నలిస్ట్ వార్త)**



మండల కేంద్రానికి చెందిన, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పూజారి శ్రీలత-శ్రీనివాస్ ల కుమార్తె సుప్రియ-సందీప్ ల వివాహ వేడుకలో శనివారం కాంగ్రెస్ నాయకులు మాజీ టిపిసిసి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల రైతుబంధు అధ్యక్షులు ఆకుల సురేందర్ రావు,మాజీ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ మహిమూద్,నాయకులు మల్యాల నర్సింహమూర్తి,మాజీ ఎంపిటిసి గుగులోత్ విజయ్ నాయక్,మేరుపోజు రవి,పూజారి సంతోష్,పిల్లి రవీందర్ పెల్లి కొమురయ్య,మైస మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు జీవన నైపుణ్యాలపై అవగాహన కలిగి ఉండాలి

## - జిల్లా పంచాయతీ అధికారి కల్పన



వర్ధన్నపేట/మార్చి1(జర్నలిస్ట్ వార్త): విద్యార్థులు జీవన నైపుణ్యాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా పంచాయతీ శాఖ అధికారి కల్పన అన్నారు. శనివారం వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా ఆదేశాల మేరకు స్ఫూర్తి కార్యక్రమంలో భాగంగా వర్ధన్నపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బాల బాలికలకు జీవన నైపుణ్యాలు అన్న విషయంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు జిల్లా పంచాయత్ అధికారి కల్పన పాల్గొని విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువు యొక్క ఆవశ్యకతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు నిమ్మ మనుజేందర్ రెడ్డి జీవన నైపుణ్యాలపై ఇచ్చిన ప్రసంగం విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకుంది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ ఈ స్ఫూర్తి కార్యక్రమం విద్యార్థులలో నిస్సందేహంగా స్ఫూర్తి నింపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వాణి, కుమారస్వామి, అశోక్, మదన్ మోహన్, బరిగెల దేవయ్య, రోహిణి దేవి, కళ్యాణి, సునీత, పిఈటి కుమారస్వామి, సుధా, జయాంజలి తదితరులు ఉన్నారు.

# ఎస్సారెస్పీ కాలువ పూడికతీత పనులను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు




రాయపర్తి/మార్చి1(జర్నలిస్ట్ వార్త):మండలంలోని మైలారం గ్రామంలో ఎస్సారెస్పీ కాలువ కూరుక పోయి రైతులు ఇబ్బంది పడుతూ ఉండడంతో శనివారం కాలువ పూడిక తీత పనులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈధులకంటి రవీందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులను నీటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు కాంగ్రెస్ పార్టీ చర్యలు చేపడుతుందని అన్నారు.రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్ద పిఠ వేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి ఎల్లారెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి ఎల్లారెడ్డి,భూపాల్ రెడ్డి రత్నాకర్ రెడ్డి దూరిశెట్టి రాజు,బుచ్చిరెడ్డి,మైబు రెడ్డి,యాకుబ్ రెడ్డి,గణేష్ మురళి శ్రీశైలం,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటాం

## - ఐజేయు జిల్లా అధ్యక్షుడు శ్రీరాం రాంచందర్



**రాయపర్తి/మార్చి1(జర్నలిస్ట్ వార్త):** నిరుపేద కుటుంబాలకు ఐజెయు అండగా ఉంటుందని టియుడబ్ల్యూజే(ఐజేయు) వరంగల్ జిల్లా అధ్యక్షుడు శ్రీరాంరాంచందర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కొత్త రాయపర్తి కాలనీకి చెందిన దుబ్బరి రాజు మూడేళ్ల క్రితం తాగుడుకు బానిసై మృతి చెందాడు. భార్య రేణుక ఇటీవల టీబీ వ్యాధితో బాధపడుతూ మరణించింది. తల్లిదండ్రుల మృతితో అనాథగా మిగిలిన చిన్నారి రచన ను శనివారం ప్రెస్ క్లబ్ నాయకులు ఐజేయు జిల్లా అధ్యక్షుడు శ్రీరాం రాంచందర్,ఐజేయు మండల అధ్యక్షుడు గిరుక సురేష్ పరామర్శించి 7,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ఐజేయు అండగా ఉంటుందని అన్నారు. భవిష్యత్ లో చిన్నారి రచన కు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఆర్థిక సహాయం అందజేసిన జర్నలిస్ట్ నాయకులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఎండీ అఫ్సర్ పాషా,కొండపల్లి ప్రసాద్ రావు,మాచర్ల పరమేశ్,బిర్రు నాగరాజు, గారె సందీప్,మాజీ సర్పంచ్ గారె నర్సయ్య,గారె వెంకన్న,గారె బిక్షపతి,గారె ఐలోని, గారె మదు, గారె విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాదిగ అమర వీరుల దినోత్సవ వేడుకలు



రాయపర్తి/మార్చి1(జర్నలిస్ట్ వార్త):మండల కేంద్రంలోనీ అంబేద్కర్ సెంటర్లో మాదిగ అమరవీరుల దినోత్సవ వేడుకలను శనివారం ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్ర పటాలను నివాళ్ళు అర్పించారు. కార్యక్రమంలో కందికట్ల విజయ్ మాదిగ, ఐత రాజు మాదిగ, వషపాక కుమార్ మాదిగ,కందికట్ల శ్రీనివాస్ మాదిగ,ఐత రాంచందర్ మాదిగ, కంజర్ల ఎల్లన్న మాదిగ, చిన్న పెల్లి రమేష్ మాదిగ, గారె నరేష్ మాదిగ,పీరని రాజు మాదిగ,రవీందర్ మాదిగ, తాటికాల మహేష్ మాదిగ, ఐత కొమురయ్య మాదిగ, గిద్దె రాఘువిందు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

## - సమాజంలో ఉపాద్యాయుల పాత్ర కీలకం
## - దేశానికి భావిభారత పౌరులను అందించే పాత్ర
## - ఉపాధ్యాయులంటేనే సమాజ నిర్మాతలు




వర్ధన్నపేట/మార్చి1(జర్నలిస్ట్ వార్త): వర్ధన్నపేట మండలం ల్యాబర్తి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. బాలకిషన్ మాట్లాడుతూ ఈ సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం అన్నారు. ఉపాధ్యాయులంటే సమాజ నిర్మాతలు, దేశానికి భావిభారత పౌరులను అందించే ప్రధానమైన పాత్రగా వారు తెలియజేశారు. స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించడం గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులుగా పాత్రను పోషించిన విద్యార్థుల అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలుగా సంఘ జయశ్రీ, డీఈఓగా అబ్బోజు రుత్విక్, మిగతా విద్యార్థినీ, విద్యార్థులు వివిధ సబ్జెక్ట్ బోధకులుగా వ్యవహరించి ఉపాధ్యాయుల బాధ్యతలు, క్రమశిక్షణ నిర్వహించి వారి అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ అబ్బోజు సునీత, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ మాసంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలి

## -జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ






భూపాల పల్లి/మార్చి1(జర్నలిస్ట్ వార్త): రంజాన్ మాసంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని భూపాల పల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మార్చి 2వ తేదీ నుండి ప్రారంభం కానున్న రంజాన్ మాసం ఏర్పాట్లుపై శనివారం ఐడిఓసి కార్యాలయంలో మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ, పోలీస్, పంచాయతి రాజ్, మున్సిపల్, విద్యుత్, ముస్లిం మత పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎటువంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. జిల్లాలోని అన్ని మసీదుల వద్ద పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేయాలని మున్సిపల్, పంచాయతి అధికారులను ఆదేశించారు. సురక్షిత మంచినీటిని సరఫరా చేయాలని తెలిపారు. రంజాన్ మాసంలో నిర్వహించే ప్రత్యేక ప్రార్థనా సమయాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర సరఫరా అయ్యేలా చర్యలు చేపట్టాలని విద్యుత్తు అధికారులకు సూచించారు. ఏదేని విద్యుత్తు సమస్య వచ్చినా తక్షణమే స్పందించేందుకు మసీదు పెద్దలకు ఆ ప్రాంతం యొక్క లైన్ మెన్ ఫోన్ నెంబర్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. భూపాలపల్లి, కాటారం, మహాదేవ పూర్ మండలాల్లో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించాలని పోలీస్ అధికారులకు సూచించారు. ప్రార్థనా మందిరాల వద్ద పట్టిష్టమైన బందోబస్తు ఏర్పాటు ఉండాలని తెలిపారు. రంజాన్ మాసంలో ముస్లింలు ఉపవాస ప్రార్థనలు చేస్తారని వారికి ఎలాంటి ఆటంకాలు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో సంతోషంగా రంజాన్ పండుగను ప్రజలందరూ జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు తెలియజేసిన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, మైనార్టీ సంక్షేమ అధికారి శైలజ, డిఎస్పి సంపత్ రావు, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్చూర్ నాయక్, డిపిఓ నారాయణ రావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# మామునూరు ఎయిర్ పోర్ట్ నిర్మాణం

## -సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



భూపాలపల్లి/మార్చి1(జర్నలిస్ట్ వార్త): వరంగల్ మామునూరు ఎయిర్ పోర్ట్ నిర్మాణం కొసం సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని, ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చే విదంగా కృషి చేసిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శనివారం భూపాలపల్లి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి ఎమ్మెల్యే ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి పలుమార్లు లేఖలు అందజేసి విజ్ఞప్తి చేయడం జరిగిందని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజల ఎన్నో ఏళ్ల కల నెరవేరిందన్నారు. వరంగల్ మామునూరు ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పట్ల ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. మామునూరు ఎయిర్ పోర్ట్ నిర్మాణం కొరకు సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖకు లేఖలు అందజేసి విజ్ఞప్తి చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుగుర్తు చేశారు.

# ఎండలు అదిరిపోతాయి..

### హెచ్చరించిన వాతావరణ శాఖ



**హైదరాబాద్: మార్చి1(జర్నలిస్ట్ వార్త):** ఈ ఏడాది ఫిబ్రవరిలోనే భానుడు తన ప్రతాపం చూపించడం ప్రారంభించాడు. అయితే రాష్ట్రంలో రానున్న రోజుల్లో ఎండలు మండిపోతాయి అంటూ.. హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. మార్చి, ఏప్రిల్, మే నెలల్లో ఎండలు తీవ్రంగా ఉంటాయని, ఇక ఏప్రిల్, మేలలో 44 నుంచి 46 డిగ్రీల వరకూ ఉష్ణోగ్రతలు నమోదు కావచ్చని అంచనా వేసింది. 1901 నుంచి 2025 వరకు సరాసరి సగటు తీసుకుంటే.. ఈ ఏడాది ఎండ తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నట్లు తెలిపింది. దక్షిణ, మధ్య తెలంగాణలతో పాటు.. హైదరాబాద్ నగర పరిసర ప్రాంతాల్లో భానుడి భగభగలు తీవ్రంగా నమోదు అయ్యే అవకాశాలు ఉన్నాయి. దక్షిణ, ఉత్తర తెలంగాణలో రాత్రిపూట ఉష్ణోగ్రతలు సైతం సాధారణం కంటే రెండు డిగ్రీలు పెరిగే అవకాశం ఉన్నట్లు పేర్కొంది.

# జెఎన్ టియులో జాబ్ మేళా ఉద్రిక్తత



**హైదరాబాద్:మార్చి1(జర్నలిస్ట్ వార్త):** కూకట్ పల్లిలోని జెఎన్ టియు యూనివర్సిటీలో జరిగిన మెగా జాబ్ మేళాలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. క్లాస్ రూమ్ కాంప్లెక్స్ వద్ద ఇంటర్వ్యూ కోసం వచ్చిన నిరుద్యోగుల మధ్య తోపులాట జరిగింది. మెగా జాబ్ మేళా అని తెలియడంతో నిరుద్యోగ యువత భారీగా తరలివచ్చింది. నిపుణ సేవా ఇంటర్నేషనల్, జేఎన్టీయూ యూనివర్సిటీ అధికారులు కనీసం ముందస్తు ఏర్పాట్లు చేయకపోవడంతోనే తోపులాట జరిగింది. 5000కు పైగా నిరుద్యోగ యువత మెగా జాబ్ మేళాకు హాజరయ్యారు. మౌలిక వసతుల కల్పనలో నిపుణ, సేవా ఇంటర్నేషనల్ సంస్థలు విఫలమయ్యామని నిరుద్యోగ యువత మండిపడుతున్నారు.

# ఆశా వర్కర్లపై ఏపీ ప్రభుత్వం వరాలజల్లు

**ఆశా వర్కర్ల గరిష్ఠ వయోపరిమితిని 62 ఏళ్లకు పెంపు**

**ఆశా కార్యకర్తలందరికీ గ్రాట్యుటీ చెల్లింపు**

**ఈ మేరకు సీఎం చంద్రబాబు నాయుడు నిర్ణయిం**

**ఇకపై మొదటి 2 ప్రసవాలకు 180 రోజులు వేతనంతో కూడిన సెలవులు**

**అమరావతి మార్చి1(జర్నలిస్ట్ వార్త):** ఏపీలోని కూటమి ప్రభుత్వం ఆశా వర్కర్లపై వరాల జల్లు కురిపించింది. ఆశా వర్కర్ల గరిష్ఠ వయోపరిమితిని 62 ఏళ్లకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. అలాగే ఆశా వర్కర్లందరికీ ప్రయోజనం చేకూరేలా గ్రాట్యుటీ చెల్లించాలని సీఎం చంద్రబాబు నాయుడు నిర్ణయించారు. అంతేగాక మొదటి 2 ప్రసవాలకు ఇకపై 180 రోజులు వేతనంతో కూడిన సెలవులు కూడా ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. వీటికి సంబంధించిన ఉత్తర్వులు త్వరలోనే వెలువడనున్నాయి. కాగా, ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా దాదాపు 42,752 మంది ఆశా కార్యకర్తలు ఉన్నారు. వీరిలో గ్రామాల్లో 37,017 మంది ఉంటే... పట్టణాల్లో 5,735 మంది ఉన్నారు. ప్రస్తుతం వారికి నెల జీతం కింద రూ. 10 వేలు అందుతోంది. ఇక సర్వీసు ముగింపులో గ్రాట్యుటీ కింద రూ. 1.5 లక్షలు అందే అవకాశం ఉంది.

# దివ్యాంగులకు యుడిఐడి కార్డులు జారీకి

# ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలి

### - సెర్ఫ్ సీఈఓ దివ్య






భూపాలపల్లి/మార్చి1(జర్నలిస్ట్ వార్త): దివ్యాంగులకు యుడిఐడి కార్డులు జారీకి ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సెర్ఫ్ సీఈఓ దివ్య అన్నారు. శనివారం వీడియో యుడిఐడి, సోలార్ విద్యుత్తు ఏర్పాటుకు మహిళా సంఘాలు డిపిఆర్ అందచేయు అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, డిఆర్డీఓ, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు, సంక్షేమ శాఖల అధికారులతో సెర్ఫ్ సిఈఓ దివ్య దేవరాజన్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగ లబ్దిదారులకి యూనిక్ డిజబులిటి ఐడి (యూడిఐడి ) కార్డు కొరకు యూడిఐడి పోర్టల్ లో ఆన్ లైన్ లో గాని, మీ సేవ ద్వారా కానీ ధరఖాస్తు చేసుకోవచ్చునని ఆమె తెలిపారు. గతంలో జారీ చేసిన సదరం సర్టిపికేట్లకు యూడిఐడి కార్డులు మంజూరు చేయటం జరిగిందని మార్చి 2025 నుండి సదరం సర్టిపికెట్లు జారీ కొరకు యూడిఐడి పోర్టల్ లో లబ్ధిదారులు దరఖాస్తు చేయుటకు అవగాహన కల్పించాలని సూచించారు. మీ సేవా కేంద్రాల ఆపరేటర్లకి, అధికారులకి శిక్షణ ఇప్పించాలని సూచించారు. దివ్యాన్గులు మార్చి మాసం నుండి యూడిఐడి పోర్టల్ ద్వారా ఖచ్చితమైన చిరునామాతో సదరం సర్టిపికేట్ కొరకు ధరఖాస్తు చేసుకుంటే చీఫ్ మెడికల్ అధికారి లాగిన్ లోకి వెళు_ందని తెలిపారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం లబ్ధిదారులు ఇచ్చిన సెల్ ఫోన్ కు మెసేజ్ వస్తుందని తెలిపారు. షెడ్యూల్ ఇచ్చిన ప్రకారం లబ్ధిదారులు మెడికల్ క్యాంప్ కు హాజరైతే వైకల్యం శాతాన్ని ప్రత్యేక వైద్యులు పరిశీలించి వికలాంగ శాతాన్ని నిర్ణయిస్తారని తెలిపారు. తదుపరి సర్టిఫికేట్ మంజూరు చేస్తారని, సర్టిపికెట్స్ ఎలాంటి ట్యాంపరింగ్ జరగకుండా వెబ్ సైట్ లో అప్ లోడ్ చేసి సంతకం చేసిన దృవీకరణ ప్రతులను హాస్పిటల్, డిఆర్డీఓ కార్యాలటీలయాల్లో భద్రపరచాలని తెలిపారు. దరఖాస్తు లో నింపిన చిరునామాకి యూడిఐడి కార్డు స్పీడ్ పోస్ట్ ద్వారా పంపటం జరుగుతుందని అన్నారు. సర్టిపికెట్ ను యూడి ఐడి పోర్టల్ నందు డౌన్లోడ్ చేసుకోవచ్చుని తెలిపారు. ప్రభుత్వ హాస్పిటల్ లో సర్టిపఫికేట్స్ జారీ చేయుటకు అవసరమైన సామాగ్రీ, టెక్నీషియన్స్, వైద్యులు లబ్దిదారుల పర్సంటేజ్ పరిశీలించుటకు ప్రత్యేక గది, యూడిఐడి సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వీడియో కాన్ఫిరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ లబ్ధిదారులు యూడిఐడి పోర్టల్ ద్వారా స్లాట్ బుక్ చేసుకునేందుకు మీసేవా కేంద్రాల నిర్వాహకులకు, డిఆర్డీఏ, సంక్షేమ శాఖల సిబ్బందికి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయాలని తెలిపారు. అలాగే ప్రభుత్వ హాస్పిటల్ క్యాంప్ లో వికలాంగులకి సర్టిపికెట్ జారీ చేయుటకు కావాల్సిన సామాగ్రీ, టెక్నీషియన్స్, డాక్టర్స్ లను ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. లబ్ధిదారులు ఆన్లైన్ లో నమోదు చేసిన అడ్రస్ వివరాలు మెడికల్ క్యాంప్ లో మరోసారి పరిశీలించేలా చూస్తామని తెలిపారు. ఈ విడియో కాన్ఫిరెన్స్ లో అదనపు కలెక్టర్ల అశోక్ కుమార్, విజయలక్ష్మి డిఆర్డిఓ నరేష్, ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెన్ట్ డా నవీన్, సంక్షేమ అధికారి మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ పోరులో అమరులకు వర్గీకరణ అంకితం

- అమరవీరుల దినోత్సవంలో ఘన నివాళి
- అమరవీరుల సాక్షిగా ఎస్సీ వర్గీకరణ సవరణ చేయాలి
- ఏబిసిడిలుగా నాలుగు కేటగిరీలు చేయాలి
- జనాభ ధమాషా ప్రకారం వాటాలు కేటాయించాలి
- ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల నేతలు



**వర్ధన్నపేట/మార్చి1(జర్నలిస్ట్ వార్త):** ఉద్యమ పోరులో మాదిగ అమరవీరులకు వర్గీకరణను అంకితం చేస్తున్నామని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల నేతలు అన్నారు. శనివారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ఎమ్మార్పీఎస్, దళిత సంఘాల నేతలు అమరవీరుల దినోత్సవం నిర్వహించారు. వర్గీకరణ కోసం అలుపెరగని పోరాటం చేసి, అసువులు బాసిన అమరులకు ఘనంగా నివాళులు అర్పించి, మౌనం పాటించారు. ఎమ్మార్పీఎస్ మండల శాఖ అధ్యక్షులు ఎర్ర సంతోష్ మాదిగ అధ్యక్షతన చేపట్టిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ నేత దళిత రత్న అవార్డు గ్రహీత మంద కుమార్ మాదిగ, ఎంఎస్పీ జాతీయ నాయకులు వేల్పుల సూరన్న మున్నూరు కాపు, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు బొడ్డు దయాకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వరంగల్ జిల్లా ఇన్చారి బిర్రు మహేందర్ మాదిగ, మాస్ రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు మాదిగలు హాజరైనారు. అనంతరం వారు మాట్లాడుతూ మహా జననేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో 30 సంవత్సరాల పాటు సుదీర్ఘ పోరును కొనసాగించారు. అమరుల సాక్షిగా రాష్ట్ర ప్రభుత్వం ఎస్సి రిజర్వేషన్ వర్గీకరణ సవరణ చేసి, న్యాయ బద్ధంగా, శాస్త్రీయంగా ఏబిసిడిలుగా, నాలుగు కేటగిరీలు చేయాలి. ఎస్సీలలో ఉండే 59 ఉపకులాలకు వారి జనాభా దామాషా ప్రకారం ఎవరి వాటా వారికి కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి రాష్ట్ర నాయకులు కందికట్ల విజయ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శాతల రమేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగ, మాదిగ ఉద్యోగుల జిల్లా నాయకులు గోలి కొమురయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు గోలి సుధాకర్ మాదిగ, ఎంఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా ధర్మయ్య మాదిగ, ఎంఎస్పి జిల్లా కార్యదర్శి ఐత రాజు మాదిగ, వశపాక



కుమార్ మాదిగ, సీనపల్లి రమేష్ మాదిగ, కందికట్ల శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మరిపట్ల అంజయ్య మాదిగ, ఎంఎస్పి మండల అధ్యక్షులు ముత్యాల మల్లేష్ మాదిగ, అధికార ప్రతినిధి బిక్షపతి మాదిగ, ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి సినపల్లి రాజ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు చాడ కరుణకర్ మాదిగ, యువసేన మండల అధికార ప్రతినిధి డాన్ మాదిగ, రాజు మాదిగ, తుమ్మల కుమార్ మాదిగ, కుమారస్వామి మాదిగ, బిర్రు సుదర్శన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో అభినందన సభ

### - ముఖ్యమంత్రి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి చిత్ర పటాలకు క్షీరాభిషేకం

**వర్ధన్నపేట/మార్చి1(జర్నలిస్ట్ వార్త):** వర్ధన్నపేట నియోజకవర్గ పట్టణ కేంద్రంలో శనివారం బహుజన రాజ్యాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు వశపాక నరసింహ ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ పి. ముత్తయ్య, బంధు సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు పల్లెల వీరస్వామి హాజరైనారు. ఈ సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సెంటర్ వద్ద ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసి అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ సుదీర్ఘకాలం పాటు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం జరిగిన పోరాటాలకు పరిష్కారం లభించిందన్నారు. ఎస్సీ వర్గీకరణతో సామాజిక న్యాయం సాధ్యమైంది



అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రులకు రుణపడి ఉంటామని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీసప్లాన్ సృష్టికర్త, తెలంగాణ రాష్ట్ర విభజన ఏర్పాటులో కీలక భూమిక పోషించిన మాదిగ వర్గానికి చెందిన మేధావి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సహకారంతో ఈనెల 4వ, తేదీన అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టబోతున్నారని పేర్కొన్నారు. ఎస్సి వర్గీకరణ ఏ ఒక్క కులానికి వ్యతిరేకం కాదని, 59 కులాల సామాజిక న్యాయాన్ని గుర్తించి, ఫిబ్రవరి 4వ, తేదీని సామాజిక న్యాయ దినంగా ప్రకటించడం గొప్ప కార్యమని కొనియాడారు. 30 ఏళ్ల పోరాటానికి సార్ధకత కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని తెలిపారు. మాదిగ అమరవీరుల త్యాగాలను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ సాధ్యం చేసిందని చెప్పారు. నాడు స్వతంత్రం కోసం పోరాడిన పార్టీ తెలంగాణ అమరవీరుల త్యాగాలను చూసి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు న్యాయమైన పోరాటం చేస్తున్న మాదిగల న్యాయపరమైన డిమాండ్ లను, మాదిగల అమరవీరుల ఆశయాల స్ఫూర్తితో ఎస్సీ వర్గీకరణ తెలంగాణలో అమలు చేసిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాస్ రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు, జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్, ఆర్ఎస్పి జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గబ్బెట నర్సయ్య, ప్రజా సంఘం అధ్యక్షులు గబ్బెట బాబు, రాయపర్తి మాజీ ఎంపీపీ కంచర్ల ఎల్లయ్య, టివిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాజు, తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా కన్వీనర్ తాటికాయల వివేకానంద, తాళ్ల రమేష్, మారేపల్లి ఎల్లయ్య, మారేపల్లి నర్సయ్య, చిన్నపెల్లి రాజు, యాకయ్య వివిధ ప్రజా సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోసానికి అన్ని వైద్య పరీక్షలు చేయించాం...

### ఆయన డ్రామా ఆడారు: రైల్వేకోడూరు రూరల్ సీఐ

**అమరావతి మార్చి1(జర్నలిస్ట్ వార్త):** ప్రముఖ సినీ నటుడు పోసాని కృష్ణమురళికి అన్ని వైద్య పరీక్షలు చేయించామని, ఆయనకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేవని రైల్వే కోడూరు రూరల్ సీఐ వెంకటేశ్వర్లు వెల్లడించారు. అన్నమయ్య జిల్లా రాజంపేట సబ్ జైలులో ఉన్న పోసాని స్వల్ప అస్వస్థతకు గురి కావడంతో ఆయనను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోసాని ఆరోగ్యంపై సీఐ వెంకటేశ్వర్లు మీడియాతో



మాట్లాడుతూ, కడుపు నొప్పి అని పోసాని కృష్ణమురళి డ్రామా ఆడారని తెలిపారు. పోసానికి అన్ని పరీక్షలు చేయిస్తే ఎలాంటి అనారోగ్య సమస్యలు లేవని రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రి, కడప రిమ్స్ వైద్యులు ధృవీకరించారని తెలిపారు. పోసాని కృష్ణమురళిని మొన్న రాత్రి అరెస్ట్ చేసి, రాజంపేట సబ్ జైలుకు తరలించామని వెల్లడించారు. ఈరోజు ఉదయం తనకు అస్వస్థతగా ఉందని, కడుపులో నొప్పిగా ఉందని పోసాని చెప్పాడని తెలిపారు. దీంతో రాజంపేట ప్రభుత్వాసుపత్రిలో చేర్చామని వెల్లడించారు. ఆ తర్వాత అక్కడి నుండి కడప రిమ్స్‌కు తరలించామన్నారు. పోసానికి అన్ని వైద్య పరీక్షలు నిర్వహించారని, ఈసీజీ సహా ఛాతీకి సంబంధించిన పరీక్షలు కూడా నిర్వహించారని ఈ వైద్య పరీక్షల్లో ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేవని వెల్లడైందని తెలిపారు. అతను నాటకమాడాడని తమకు అర్థమైందని తెలిపారు. పోసానికి ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేవని, పూర్తిగా ఫిట్‌గా ఉన్నాడని వెల్లడించారు